రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# గ్రామీణ రహదారులకు మహర్ధశ

- నియోజకవర్గంలోని వివిధ గ్రామాల రహదారులకు రూ.10.25 కోట్లు మంజూరు
- ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలు తాండల రహదారులకు మహర్ధశ చేకూరింది. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చొరవతో వివిధ తండాల రహదారులకు 10.25 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం మంజూరు చేశారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి నిధులకు సంబంధించి పూర్తి వివరాలను మీడియాకు అందజేశారు. దర్గా రోడ్డు నఉంచి కోల్ బాయి తండా, మేకగూడ గ్రామం వర కు రూ.1.60 కోట్లు, వెలిజర్ల నుంచి జీడిగడ్డ తండ వరకు రూ.1.20కోట్లు, చింతగట్టు తండా నుంచి పొల్కొని గుట్ట తండా వరకు రూ.1.20 కోట్లు,, ఆర్ అండ్ బి రోడ్డు నుంచి బలిజరాల తండా, వేములనర్వ గ్రామం వరకు రూ. 65 లక్షలు, పీఆర్టీ రోడ్డు నుంచి నాను తండా వయా బాల్య తండా, తొమ్మిదిరేకుల గ్రామం వరకు రూ.2కోట్లు, జడ్పీ రోడ్డు నుంచి పిట్టలగడ్డ తండా, కందివనం గ్రామం వరకు రూ.70లక్షలు, పీఆర్టీ రోడ్డు నుంచి ధర్మ్యా తండా, మేకగూడ గ్రామం వరకు రూ.30 లక్షలు, పీఆర్టీ రోడ్డు నుంచచి చీలం బాయి తండా, ఆయోధ్యపూర్ తండా వరకు రూ.1.50 కోట్లు, ఎంఎస్ఎస్ ఫార్మా నుంచి పెద్దకుంట తండా, నందిగామ గ్రామం వరకు రూ.40 లక్షలు, జాకారం జడ్పీ రోడ్డు నుంచి వేపకుచ్చతండా, చింత కుంట తండా గ్రామం వరకు రూ.70లక్షలు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజ య్యయాదవ్ ముఖ్య మంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తండాల అభివృద్ధికి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అమోఘమని పలువురు ఎమ్మెల్యేను కొనియాడారు.

## బాలుని మృతికి కారకులైన వారిపై కేసు నమోదు చేయాలి

### : జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** నిజాంపేట్‌లో బాలుడు తేజస్ మిథున్‌రెడ్డి మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు, వారిపై కేసు నమోదు చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య పోలీసులను ఆదేశించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న విష్ణుప్రియనగర్‌లో మున్సిపల్ అధికారుల ముందస్తు అనుమతి లేకుండ వరద నీటిని దారి మల్లించేందుకు గుర్తు తెలియని వ్యక్తులు నాల పైకప్పును తెరిచి ఉంచటంతో నాలుగేళ్ల బాలుడు తేజస్ మిథున్‌రెడ్డి మృతిచెందారని అన్నారు. దీనికి సంబంధించిన వారిని గుర్తించి వారిపై పోలీసులు చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. విష్ణుప్రియనగర్‌లోని తుర్కచెరువుకు అనుసందానంగ ఉన్న నాలా పైకప్పును ఈ నెల 5వ తేదీన వరద ఉధృతిని మళ్లించేందుకు తెరిచి ఉంచటం వల్లె పైకప్పు దాటేందుకు తేజస్ మిథున్‌రెడ్డివెళ్లగ అక్కడ నాలా తెరిచి ఉండటం వల్ల అందులో కొట్టుకపోయి బాలుడు మృతిచెందారని అధికారులు, తల్లిదండ్రులు తెలిపిన మేరకు దీనికి సంబంధించి బాధ్యులను గుర్తించి పట్టుకుని వారిపై, అపార్ట్‌మెంట్ వారిపై కేసు నమోదు చేయాలని ఎఫ్ఐఆర్ చేయాలని బాచుపల్లి పోలీసులను జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య ఆదేశించారు. మృతుడు నాలుగేళ్ల బాలుడు తేజస్ మిథున్‌రెడ్డి తల్లిదండ్రులకు,బాధిత కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# బాలింతల,పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 6, ప్రభాతవార్త**



పోషణ్ మాసోత్సవం సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గర్భిణీ స్త్రీల, బాలింతల, పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని, బవర్దకమైన ఘౌష్టికాహారం అందించా లని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సూ చించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో పోషణ్ మాసోత్సవ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య మాట్లాడుతూ సెప్టెంబరు మాసం మొత్తంలో జరిగే పోషణ్ మాసో త్సవం కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబం ధిత అధికారులకు ఆయన సూచించారు. దీనిలో సం బంధిత అధికారులు, సిబ్బంది అందరు పాల్గొని విజ యవంతం చేయాలని సమిష్టి కృషి చేయాలని ఆయన సూచించారుకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, డిఇఓ విజయకుమారి, సంబంధిత అధికారులు, పలుశాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆర్డీవోలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు, ఏపీఎంలు, ఎ శాఖ ఏఈలు, డిఈ లతో సీజనల్ వ్యాధులు, పారిశుధ్యం, హరితహారం, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, మన ఊరు-మన బడి తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో సీజనల్ వ్యాధుల ప్రబలకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మురికి కాలువలు, రోడ్లపై నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టి తొలగించాలన్నారు. పిచ్చి మొక్కలను, గడ్డిని గ్రాస్ కట్టర్లతో తొలగించి దోమలు ప్రబలకుండా తక్షణ చర్య చేపట్టాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ స్ప్రే చేయాలని, ప్రతి వారం డ్రై డే కచ్చితంగా పాటించి, పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అన్నారు. వైరల్ జ్వరాలు ప్రబలకుండా వైద్యశాఖ ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వ హించాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా వాటర్ ట్యాంకు లను పరిశుభ్రపరిచే క్లోరినేషన్ చేయాలని సూచించారు. హరితహా రంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అన్నారు. ప్రతి మొక్కకు సాసరింగ్ చేసి, నీరు పో సి సంరక్షించాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం కేటాయిం చిన గ్రీన్ బడ్జెట్‌ను హరితహారం మొక్కల సంరక్షణకు మాత్రమే వినియోగించాలని, ఇతర పనులకు వినియోగిస్తే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. అవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన మొక్కల న్నీ పెద్ద సైజు, నాణ్యమైనవిగా ఉండాలని అన్నారు. వచ్చే వారం నుంచి నాటిన అవెన్యూ ప్లాంటేషన్ లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాన ని, నిర్లక్ష్యం వహించినట్లయితే తీవ్ర చర్యలు తప్పని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠధామాలు, కంపోస్టు షెడ్లు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా నిర్వహణ సక్రమంగా ఉండాలని, వీటన్నిటిని వినియోగంలో ఉండాలని సూచించారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులను వేగవంతం చేసి మాసాంతం వరకు పూర్తి చేయాలని అన్నారు. గతంలో మంజూరైన 269 గ్రామపంచాయతీ భవనాలను పూర్తిచేస్తూ, కొత్తగా మంజూరైనా 21 గ్రామపంచాయతీ భవనాలకు గ్రౌండ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. మన ఊరు-మన బడి క్రింద చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి అన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులతో పాటు 30 లక్షలకు తక్కువగా ఉన్న పనులన్నిటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని డిగ్రీ కళాశాలలో ఎలక్ట్రోల్ లెటర్స్ క్లబ్బులు ఏర్పాటు చేసి ఓటు హక్కు ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటి వరకు ఓటరుగా నమోదు గాని ఐకెపి, మెప్మా, ఎస్.ఆర్.ఇ.జి.ఎస్ సంఘాలు వారి కుటుంబ సభ్యులందరికీ ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఇట్టి పనులలో వేగం పెంచేందుకు గాను పోలింగ్ కేంద్రాల వారిగా బిఎల్ఓ లు, బిఎల్ఏ లు, వీఏఓ లతో సమావేశాలు నిర్వహించి ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని వారిని వెంటనే ఓటర్ గా నమోదు చేయించాలని అన్నారు. చనిపోయిన ఓటర్లను తొలగించే ముందు తప్పనిసరిగా నిబంధన ప్రకారం కుటుంబ సభ్యుల నుంచి సెల్ఫ్ ఆధార్ అటాస్టేషన్ తీసుకోవాలన్నారు. డబల్ ఓటు ఉన్న వారి నుంచి రాతపూర్వకంగా వారి సమ్మతి తీసుకొని తొలగింపులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, డీఆర్డీఓ కృష్ణన్, డిపిఓ తరుణ్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సుభాషిణి, డీఈఓ రేణుకా దేవి, ఈఈ పి ఆర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

# అపార్ట్‌మెంట్‌లోకి చేరిన వరద నీరు

## -నీటితో పారుతూ జలమయమైన రోడ్లు
## -ఆందోళనలో కాలనీ వాసులు



వినాయక్ నగర్ కాలనీలో నిలిచిన నీరు



వినాయక్ నగర్ కాలనీని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి తదితరులు

**మేడ్చల్, సెప్టెంబర్ 6. ప్రభాతవార్త :** విస్తారంగా కురిసిన వానకు మేడ్చల్ పట్టణంలోని కాలనీలు నీటిలో మునిగి తేలుతున్నాయి. పట్టణంలోని వినాయక్ నగర్ కాలనీలో నిలిచిన నీటితో ప్రజలు ఇంటి నుండి కాలు బయటకు పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. రెండు రోజులుగా కాలనీ వాసులు నీటితో ఇబ్బందులు పడుతున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న వానతో పాటు మంగళవారం ఉదయం కురిసిన జోరు వానకు వినాయక్ నగర్ కాలనీలోకి నీరు వచ్చి చేరింది. ఈ నీటితో రోడ్లు, కాలనీలోని కాళీ ప్లాట్లు నిండిపోయి జలమయమైయ్యాయి. వాన నీటికి కాలనీ పై భాగంగా ఉన్న తుమ్మ చెరువు నుంచి వచ్చిన నీరుతో మరింత సమస్య ఏర్పడింది. ఈ నీటితోనె నానా అవస్తలు పడుతున్న ప్రజలకు మంగళవారం రాత్రి తుమ్మ చెరువు తూమును ఎవరో విప్పడంతో పెద్ద ఎత్తున నీరు కాలనీలోకి వచ్చి నిండిపోవడంతో చెరువును తలపించింది. కాలనీలో రోడ్లపై నీరు పారడంతో పాటు తెల్లవారే సరికి ఇండ్లలోకి, అపార్ట్‌మెంట్లలోకి నీరు వచ్చి చేరాయి. సమీపంలోని ప్రైవేట్ పాఠశాల ప్రాంగణం, ఇండ్ల పరిసరాలు, రోడ్లు నీట మునిగి ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. కాలనీ వాసులు ఆందోళన చెంది మున్సిపల్ పాలకులు, అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడంతో బుధవారం ఉదయం నిలిచిన నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. చెరువు తూములో నుంచి నీరు ఏకదాటిగా వస్తుండంతో రోడ్లపై నీరు పారుతూనె ఉంది, కాలనీలో నిలిచిన నీరు కొద్దిపాటిగా తగ్గినా సమస్య మాత్రం అలాగే ఉంది. కాలనీ రోడ్డుపై నీరు పారుతుండటంతో విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**కాలనీని సందర్శించిన మున్సిపల్ చైర్మన్**

నీట మునిగిన వినాయక్ నగర్ కాలనీని మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి, నాయకులు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. నీరును తొలగించే విదంగా చర్యలు తీసుకుంటున్నామని, సిబ్బందితో పనులు చేయించి, జేసీబీ సహాయంతో అడ్డంకులను తొలగించారు. వానాకాలం సీజన్ కావడంతో ప్రజలు రోగాల బారిన పడకుండ జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా చైర్మన్ తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నర్సింహ రెడ్డి, శేఖర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, ప్రతాప్, రమేష్, శైలేందర్ వినాయక్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# స్థానికులకు దక్కని డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు

## -మేడ్చల్ నియోజకవర్గంలో నిర్మించారు..సరే వాటి పంపిణీ మాత్రం నగరవాసులకా..?
## -టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్



మేడ్చల్ జిల్లా విలేకరులతో మాట్లాడుతున్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ (జంగయ్యయాదవ్),పాల్గొన్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 6, ప్రభాతవార్త** మేడ్చల్ నియోజకవర్గంలో పలు చోట్ల నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకు పంపిణీ చేయకపోవటం దారుణమని, స్థానికులకు ఇవ్వకుండ నగర వాసులకు ఇవ్వటం ఎంత వరకు సబబు అని, మంత్రి మల్లారెడ్డి స్థానికులకు ఇప్పించటంలో విఫలమయ్యారని టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ (జంగయ్యయాదవ్) విమర్శించారు. బుధవారం మేడ్చల్ జిల్లా విలేకరుల సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించటానికి బిసిల, ఎస్సీల నుంచి పలు చోట్ల సాగుచేసుకుంటున్న భూములను తీసుకుని ప్రభుత్వ భూమి అని స్వాధీనం చేసుకున్నారని, వాటిని బాధితులతో పాటు స్థానికులకు కూడ ఇవ్వకపోవటం అన్యాయమన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని పలు మున్సిపాల్టీల, మండలాల పరిధిలో డబుల్‌బెడ్‌రూమ్‌లను వేలాదిగ నిర్మించటం జరిగిందని, వాటిని జిహెచ్ఎంసి కింద నగర వాసులకు వాటిని పంపిణీ చేయటం ఎంత వరకు సబబు అని ఆయన విమర్శించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో పరిశీలిస్తే సుమారు 80వేల మంది వరకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కోసం ధరఖాస్తులు పేదలు చేసుకున్నారని, అయితే వాటిలో 30శాతం వరకు అర్హులని గుర్తించినప్పటికీ అవి కూడ జిహెచ్ఎంసి పరిధిలోని వారికి మాత్రమే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ చేయటం అన్యాయమని, మేడ్చల్ నియోజకవర్గ పేదలకు స్థానికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. ఎంతో మంది దళితులు, బిసిలు, పేదలు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తారని నియోజకవర్గ ప్రజలు ఆశలో ఉన్నారని వారికి బిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని, స్థానికులకు ఇవ్వకుండ నగరవాసులకు కేటాయించటం దారుణమని టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ విమర్శించారు. అదే విధంగ మేడ్చల్ నియోజకవర్గంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఎన్నో ఉన్నా వాటిలో ఏ ఒక్కదాన్ని కూడ మోడల్ స్కూల్‌గ అభివృద్ధి చేయలేదని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యేగా,మంత్రిగా మల్లారెడ్డి ఉండి మేడ్చల్ నియోజకవర్గంకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయించలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. అదే ప్రైవేట్ మెడికల్ కాలేజీలను, యూనివర్సిటీని మాత్రం మంజూరు చేయించుకున్నారని ఆయన అన్నారు. కార్మిక శాఖమంత్రిగా ఉన్నా నియోజకవర్గంలో యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించలేదని ఆయన విమర్శించారు. నాలుగేళ్లలో చేయకుండ ఎన్నికలు వస్తున్నాయని స్వంత డబ్బులతో సిసి రోడ్లు వేయించటం, గుడ్లు,దేవాలయాల నిర్మాణంకు స్వంత నిధులు ఖర్చు చేయటం చూస్తే ఎన్నికల భయం పట్టుకుందని స్పష్టం అవుతుందని ఆయన అన్నారు. విద్య, వైద్యం సేవలో, ఇళ్లస్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీలో, ఉపాధి ఉద్యోగాలు కల్పించటంలో అన్యాయం జరుగుతుందని,విద్య,వైద్యం ప్రైవేట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన విమర్శించారు. ఇక కేంద్రంలో,రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. 15రోజుల్లో స్థానికులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని,ఇళ్ళపట్టాలు స్థలాలు ఇవ్వాలని లేకుంటే ఆందోళనలు చేపడుతామని టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళాప్రధాన కార్యదర్శి సరిత వెంకటేశ, ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ఘట్‌కేసర్ మండల అధ్యక్షులు కర్రె రాజేశ్, మేడ్చల్ మాజీ జడ్పీటిసి, గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, నాగారం మున్సిపాల్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ఎం. శ్రీకాంత్‌యాదవ్, ఘట్‌కేసర్ సీనియర్ నాయకులు అంజనేయులుయాదవ్, పోచారం మున్సిపాల్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు ఆర్.రాజు, పలువురు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకలు



బొక్కోనిగూడలో గోపిక, చిని న్కృష్ణుల వేషధారణలతో చిన్నారులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు.గోకులాష్టమి సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాస ంస్థలో చిన్నారులు గోపికా, కృష్ణుని వేషధారణలతో సందడి చేశారు. ఘట్‌కేసర్, శివారెడ్డిగూడ, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, బొక్కోనిగూడ, చౌదరిగూడ, వెంకటాద్రిటౌన్‌షిప్, ఎదులాబాద్, మద్రిపల్లిగూడ తదితర చోట్ల జన్మాష్టమి ఉత్సవాలు జరిపారు. చిన్నారులు గోపికా, చిన్ని కృష్ణుల వేషాలతో ఆకట్టుకున్నారు. గురువారం ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు యాదవ సంఘాల నాయకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.



శ్రీకృషు ్ణడి వేషాధారణలో చిన్నారి లౌకిక్ గుప్తా

# బీసీల ప్రాధాన్యతపై స్పెషల్ ఫోకస్

## - బీసీ డిక్లరేషన్ సభ కోఆర్డినేటర్ వీర్లపల్లి శంకర్
## - బీసీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ కమిటీ సమావేశంలో పలు విషయాలపై చర్చలు



సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్.

**షాద్‌నగర్, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రంలో, పార్టీలో బీసీల ప్రాధాన్యత పెరిగేలా కాంగ్రెస్ పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టిందని, బీసీ డిక్లరేషన్ ప్రకటించేందుకు సన్నాహాలు మొదలయ్యాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, బీసీ డిక్లరేషన్ సభ కోఆర్డినేటర్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. బీసీల సమస్యల పట్ల పూర్తిగా చర్చించి డిక్లరేషన్ సభ ద్వార ఓ భరోసా కల్పించాలనే చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో త్వరలోనే చేపట్టబోయే బీసీ డిక్లరేషన్ సభ యొక్క విధివిధానాలపై బీసీ డిక్లరేషన్ ఛైర్మన్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో బుధవారం ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ డిక్లరేషన్‌లో చేర్చాల్సిన పలు అంశాలపై సూచనలు, సలహాలను అందించారు. ఈ ముఖ్య సమావేశానికి బీసీ నేతలు మధుయాష్కిగౌడ్, పొన్నం లక్ష్మయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... షాద్‌నగర్‌లో నిర్వహించే బీసీ డిక్లరేషన్ సభలో బడుగు బలహీన వర్గాలకు, అన్ని వర్గాలకు సరియైనా న్యాయం జరిగేలా తీర్చిదిద్దుతున్నామని ఆయన అన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో వైఎస్సార్ సంక్షేమ పథకాల అభివృద్ధి గురించి ప్రజలు చర్చించుకుంటున్నారని, అలాంటి సంక్షేమాన్ని బీసీలకు కూడా చేయగలిగితే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతామని ఆయన అన్నారు. భారీ బహిరంగ సభ ఏర్పాటుచేసి డిక్లరేషన్ ప్రకటించాలని కాంగ్రెస్ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున బీసీల ఆశలు ఆశయాలను నెరవేర్చాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్, కుమార్ గౌడ్,బీసీ సెల్ అధ్యక్షుడు జకారం శేఖర్, ఆశోక్,నవీన్ పాల్గొన్నారు.

# కొత్తూర్‌లో భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో హైడ్రామా

- -పెంజర్ల భూముల రిజిస్ట్రేషన్లపై గ్రీన్ సిగ్నల్ ఇచ్చి మాట మార్చిన ఆర్డీవో
- -నా చేతుల్లో ఏమి లేదని చేతులెత్తేసిన వైనం
- -దళితుల భూముల రిజిస్ట్రేషన్ ఆపినందుకు భారీ ఎత్తున్న ముడుపులు చేతులు మారినట్లు ఆరోపణలు
- -కాలయాపనతో కోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చుకునేందుకు సమయం ఇచ్చిన అధికారులు
- -దళితుల ఆగ్రహాన్ని రుచి చూపిస్తామంటూ ఎర్రోళ్ల జగన్ హెచ్చరిక

**కొత్తూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలో గత రెండు రోజులుగా అధికారులు భూముల రిజిస్ట్రేసన్ చేయకుండా నిలిపివేశారు. మండలంలోని పెంజర్ల గ్రామంలో మూడు ఎకరాల భూమికి సంబంధించి నాటకీయ పరిణామాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఓ అజ్ఞాత వ్యక్తి స్థానిక తహసీల్దార్ జానకికి ఏదో ఫిర్యాదు చేశారని ఆమె రిజిస్ట్రేషన్ చేయకుండా మంగళవారం విధుల నుండి అర్థాంతరంగా వెళ్లిపోయారు. ఆ మరుసటి రోజు బుధవారం రిజిస్ట్రేషన్ జరుగుతుందని బాదితులు కొంతమంది దళితులు ఎదురుచూడగా బుధవారం హైడ్రామాల మధ్య తహసీల్దార్ జానకి సెలవు పెట్టారని కార్యాలయ వర్గాలు చెప్పడంతో బాధితులు పెద్ద ఎత్తున్న ఆందోళనకు దిగారు. అధికారుల నిర్లక్ష్యానికి ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొత్తూ_ర్ రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందిని బయటకు పం పించి తలుపులు మూసి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున్న బాధితులు ఆందోళన చేపట్టారు. అయితే ఆందోళన విరమించాలని స్థానిక ఏఎస్సై అబ్దుల్లా తదితర సిబ్బంది ఆందోళనకారులను కోరారు. షాద్‌నగర్ ఆర్డీవోతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యను వివరించగా మధ్యాహ్నం మూ డు గంటలకు రిజిస్ట్రేషన్ ప్రక్రయను పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో దళితులు ఆందోళన విరమించారు. కానీ తిరిగి మూడు గంటలకు రైతులు రిజిస్ట్రేషన్ కోసం ప్రయత్నించగా శరామాములుగా వారు రిజిస్ట్రేషన్ నిర్వహించలేదు. దీంతో ఆర్డీవోను మరల ప్రశ్నించగా మాట మార్చిన ఆర్డీవో నా చేతులో ఏమి లేదని చేతులెత్తేశారు. దీంతో బాధిత మహి ళా దళిత రైతులు కర్రోళ్ల యాదమ్మ, ఆకంపల్లి ఎల్లయ్య, దేశాల చంద్రకళ, మాసాని లక్ష్మమ్మ, చిగురు రాంచెంద్రయ్య తదితర బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్లాట్ బుక్ చేసుకున్నామని మంగళవారం రిజిస్ట్రేషన్ జరుగుతుందని భావించగా తప -సీల్దార్ జానకి మధ్యలో వెళ్లిపోయారని మీడియా ముందు బోరున విలపించారు. తమ కూతు రు పెళ్లి ఉందని కొందరూ ఇల్లు కట్టుకోవాలని మరికొందరు భూములు రిజిస్ట్రేషన్ చేసేందుకు అధికారులు సెలవులు పెట్టి మరి వెళ్లిపోతున్నారని,పై అధికారులు ఇక్కడ ఇంత జరుగుతున్న రాకపోవడం జిల్లా కలెక్టర్ స్పందించకపోవడం పట్ల ఎలాంటి సంకేతాలు ప్రజాస్వామ్యంలో ఇస్తు న్నారని ఎర్రోళ్ల జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులను గోసపెట్టిన అధికారులు బాగుపడరని శాపనార్థాలు పెట్టారు. తమ భూముల వ్యవహారంలో కాలయాపన చేసి కోర్టు నుండి ఉత్తర్వులు తీసుకువచ్చి సమస్యను జఠిలం చేసేందుకు కొందరూ రియాల్టర్లు కుమ్మక్కయ్యారని వీరి వెనుక ఓ అజ్ఞాత వ్యక్తి కొంతమంది పైరవీలు చేశారని భారీ మొత్తంలో ముడుపులు చేతులు మారా యని ఎర్రోళ్ల జగన్ ఘాటుగా ఆరోపించారు. దళితుల ఆగ్రహం రుచి చూపిస్తామని హెచ్చరించా రు. కోసమెరుపు ఏమిటంటే పెంజర్ల భూముల రిజిస్ట్రేషన్ ఆపేందుకు రెండు రోజులుగా మం డలంలోనే పూర్తిగా రిజిస్ట్రేషన్ ప్రక్రియని బంద్ చేశారు. దీనిపై అధికారులు వెనుక ఉండి డ్రామాలాడిస్తున్న అజ్ఞతవాసులు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రజలు అంటున్నారు.

# పోలీసు అభ్యర్థుల శిక్షణకు ఏర్పాట్లు చేయాలి

## -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** పోలీసు అభ్యర్థుల శిక్షణ కొరకు కేంద్రం మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.బుధవరం జిల్లా పోలీస్ కేంద్రాన్ని ఎస్పీ కోటిరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాకు 215 మంది పోలీస్ అభ్యర్థులు శిక్షణ కొరకు రాబోతున్నారని,అందుకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని పోలీస్ శిక్షణ కొరకు రాబోయే పోలీస్ సిబ్బందికి వసతులలో ఎలాంటి ఇబ్బంది ఉండకుండా ఏమైనా మరమ్మతులు ఉన్నట్లు అయితే వెంటనే పూర్తి చేయాలని సూచించారు.పేరేడ్ గ్రౌండ్ ,బ్యారేక్‌లు,మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లు,తరగతి గదులు,వంటగది,క్లాస్ రూమ్స్,బిఓఎసి ట్రాక్ మొదలగు వాటిని జిల్లా ఎస్పీ పరిశీలించి వీటిలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏమైనా మరమ్మత్తులు ఉన్నట్లు అయితే వెంటనే పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటిపి ప్రిన్సిపాల్ మురళీధర్,డిటిసి వైస్ ప్రిన్సిపాల్ డీస్పీ విజయ్,లా ఇన్స్‌పెక్టర్ పరేమేశ్వర్,ఎస్ఐలు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఎమ్మెల్యే టికెట్‌కు జగన్‌గౌడ్ దరఖాస్తు


బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ధరఖాస్తు చేస్తున్న జగన్‌గౌడ్

**మేడ్చల్, సెప్టెంబర్ 6. ప్రభాతవార్త ః**
బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మేడ్చల్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి గాను మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన గౌరారం జగన్‌గౌడ్ దరఖాస్తు చేసుకున్నాడు. తనకు కూడ ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండలం, మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శులు శ్రీశైలం, ప్రేమ్ దాస్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి రాఘవరెడ్డి, నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, రాజేష్, మహేష్, ఈశ్వర్, నగేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గేట్ వై ఐటీ పార్క్‌లో పనులకు భూమి పూజ


ఐటీ పార్క్‌లో నిర్వయించిన భూమి పూజ

**మేడ్చల్, సెప్టెంబర్ 6. ప్రభాతవార్త ః**
కండ్లకోయలోని గేట్‌వే ఐటి హబ్‌లో నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సైట్‌ను శుభ్రపరిచి కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో కెబిఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్ సీఆర్‌ఓ సుధాకర్, టిఎస్ఐఐసి అధికారులు, కొంపల్లి ఐటి ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మతల్లి బోనాలు



**ఆమనగల్లు సెప్టెంబర్6,ప్రభాతవార్త :**
ఆమనగల్లు పట్టణంలో బుధవారం పూసలి సామాజిక వర్గ ప్రజలు పోచమ్మ తల్లి బోనాలను వైభవంగా జరుపుకున్నారు. సాయంత్రం బోనాలను ఊరేగింపు నిర్వహించి పురవీధులలో సందడి చేశారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పుసలి సంక్షేమ సంఘం ప్రతినిధి పూసలి సత్యం ఆధ్వర్యంలో వేడుకలు జరగగా ప్రజాప్రతినిధులు చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, జడ్పిటిసి అనురాధ పత్య నాయక్, వివిధ పార్టీల నాయకులు హాజరైనారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు


మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్న బిజెపి, కాంగ్రెస్ నాయకులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్దసంఖ్యలో వచ్చి బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం మర్రిపల్లిగూడ, ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్, కొండాపూర్‌లకు చెందిన పలువురు బిజెపి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు బుధవారం ఆపార్టీలకు గుడ్‌బై చెప్పి అధికార బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. రాష్ట్ర వడ్డెర కుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు శివరాత్రి వెంకటేశ్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘం సభ్యులు, మహిళలు మంత్రి నివాసానికి వెళ్లి మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా మంత్రి వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శివరాత్రి శ్రీకాంత్, మక్కల శంకర్, అంజనేయులు, మల్లేశ, అశోక్, కమలమ్మ, ఈశ్వరమ్మ, కవిత, బాలనర్సమ్మ, సరస్వతీ, స్వరూప, మాధవి, రాజేశ్వర్, సుదర్శన్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు ఒరిగంటి వెంకటేశ్‌గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.రమేశ్, ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, నాయకులు బొక్క విష్ణువర్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

## రుణమాఫీ డబ్బులు సద్వినియోగం చేసుకోవాలి
### -పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి


రైతులతో మాట్లాడుతున్న సీఈవో నాగరాజు

**యాచారం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**
రైతులు రుణమాఫీని సద్వినియోగం చేసుకోవాలని యాచారం ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘం చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, సీఈవో నాగరాజులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో రైతుల రుణమాఫీ చేస్తే వచ్చిన రైతులకు పట్టా పాస్ బుక్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. రుణమాఫీ అయిన వారికి కొత్త రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ట్లు స్పష్టం చేశారు. రైతులు రుణమాఫీ నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### మెలుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి
**ఆమనగల్లు, సెప్టెంబర్6, ప్రభాతవార్త:**
రైతులు సాగులో మెలుకువలు పాటించి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి సూచించారు. సేంద్రీయ ఎరు వులు వాడకం వల్ల రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని ఆమె వివ రించారు. భారీ వర్షాల మూలంగా వ్యవసాయాధికారులు పంటలను పరిశీలించారు. రైతులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి శివతేజ, రైతులు కంబాలపల్లి అడివమ్మా, లక్ష్మమ్మ, లట్టు పల్లి అంతమ్మ, వెంకటయ్య, నారయ్య, బొడ్డుపల్లి బాలయ్య ఉన్నారు.


పంటలను పరిశీలిస్తున్న ఏఓ అరుణ కుమారి

## వైద్య కళాశాలలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలి : కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఈ నెల 15న ప్రారంభించే వైద్య కళాశాలలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం వైద్య కళాశాల పరిసరాలను, వైద్య విద్యార్థులకు వసతుల సౌకర్యం నిమిత్తం భవనాల పరిశీలన, కేజీబివి బాలికల కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 15న వర్చువల్‌గా జిల్లా వైద్య కళాశాలను ప్రారంభిస్తున్న సందర్భంగా చేపట్టాల్సిన పనులపై అధికారులకు సూచనలు చేశారు. వైద్య కళాశాలలో ఔట్ సోర్సింగ్‌పై సిబ్బందిని నియమించుకునే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించారు. కళాశాల ఆవరణలో వీధి దీపాలను అమర్చే విధంగా చర్యలు చేపట్టాలని డిప్యూటీ ఇంజనీర్ లక్ష్మీనారాయణను ఆదేశించారు. ఏరియా ఆసుపత్రి పనులను వేగవంతం చేస్తూ 20 రోజుల్లో పూర్తి అయ్యేలా కార్యచరణ రూపొందించుకొని పనులు చేపడుతూ రోజువారి పనులను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ)కి నివేదిక సమర్పించాలని కాంట్రాక్టర్ ,డీఈకి సూచించారు. వైద్య కళాశాలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నూతనంగా నిర్మించిన కేజీబివి పాఠశాలను పరిశీలించి తదనంతరం విద్యార్థినిలతో వసతి గృహంలో సౌకర్యాలపై, బోధన విధానంపై కలెక్టర్ అడిగి



తెలుసుకున్నారు. వసతి గృహంలో టాయిలెట్స్, తలుపులు, కిటికీల, ప్యాచ్ వర్క్ మరమ్మతులను చేపట్టాలని ఈడబ్ల్యుఐడిసి డిఇ రాజును కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో వైద్య కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ మాలిని, సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య, డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రదీప్ కుమార్, డిఎస్సీడివో మల్లేశం, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, కేజీబివి కళాశాల ప్రిన్సిపల్ స్వరూప, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ : మంత్రి మల్లారెడ్డి


.శామీర్‌పేట మండల పరిషత్ హాల్‌లో లబ్దిదారులకు ఇళ్లపట్టాలను పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న ఎంపిపి, సర్పంచు, ఎంపిటిసి, అధికారులు, తదితరులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**
అర్హులైన పేదలకు ఇళ్లస్థలాల పట్టాలు పంపిణీ చేయటం జరుగుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట గ్రామం వారికి ఎంపిడిఓ ఆఫీస్‌లో, బొమ్మరాసపేట్ వారికి ఆ గ్రామపంచాయతీ వద్ద ఇళ్లపట్టాలను లబ్దిదారులకు మంత్రి మల్లారెడ్డి పాల్గొని పంపిణీ చేశారు. ఆయా గ్రామాల సర్పంచులు వి.బాలమణి, ఎం.గీతమహేందర్‌ల ఆధ్వర్యంలో పట్టాల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సూచనలతోనే పేదలకు ఇళ్లస్థలాలు పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు, మేడ్చల్ నియోజకవర్గంలో ఈ వారంలోనే మూడు వేల మందికి అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకంను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇళ్లపట్టాలతో పాటు గృహలక్ష్మి పథకంను కూడ మూడు లక్షల రూపాయల చొప్పున అందజేస్తామని అన్నారు. గృహలక్ష్మి కింద 3వేల మందికి 30కోట్ల రూపాయలు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చినా కేటాయించినా పొజిషన్ చూపలేదని, పరిష్కారం చేయలేదని అర్హులైన వారికి న్యాయం చేసి ఇళ్లపట్టాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, వైస్ ఎంపిపి సుజాత, సర్పంచులు వి.బాలమణి, ఎం.గీతమహేందర్, ఎంపిటిసిలు డి.సాయిబాబు, ఎస్.ఇందిర, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఓ జి.వాణి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మండల రైతు సమితి అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, ఉపసర్పంచులు, వార్డుసభ్యులు, కోఆప్షన్‌సభ్యులు, పలువురు అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. బొమ్మరాసిపేట్‌లో మాత్రం కాంగ్రెస్ నాయకులు నిరసనలు తెలిపి అడ్డుకోవటంతో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ నాయకులు హరివర్దన్‌రెడ్డిని, పలువురు నాయకులను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**కీసర, సెప్టెంబరు6, ప్రభాతవార్తః**
హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాగారం మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్ అన్నారు. బుదవారం నాగారం మున్సిపల్ పరిధిలోని ఏబిసి సెంటర్ రోడ్డుకు ఇరువైపులా అడిషనల్ కలెక్టర్ ఆదేశానుసారం 9వ విడత హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మొక్కను జాగ్రత్తగా పెంచాలన్నారు, ప్రతి మొక్కకు పాదులు చేయాలి, చుట్టూ గడ్డి తొలగించాలని ఏపుగా పెరిగే విదంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం హరితహారం మొక్కలకు ట్రీ గార్డులను పరీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**హరితహారం మొక్కలు నరికితే చర్యలు తప్పవుః**
హరితహారం మొక్కలు నరికితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని నాగారం మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్ హెచ్చరించారు. బుదవారం మున్సిపల్ పరిధిలోని ఎస్‌వినగర్ కాలనీలో రోడ్డుకు విజయ హస్పిటల్ ప్రక్కన నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ముందు ఉన్న యజమాని భగవాన్‌దాస్ మున్సిపల్ నుండి అనుమతి తీసుకోకుండా రోడ్డు ప్రక్కనే ఉన్న చెట్లను తొలగించినందుకు కమీషనర్ లక్ష 80 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మున్సిపల్ అనుమతి లేకుండా హరితహారం మొక్కలు నరికితే జరిమానా విధించి క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు.


హరితహారంలో మొక్కలు నాటుతున్న నాగారం మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్

## ముగ్గురు కార్మికులకు మెరుగైనా చికిత్సచేయించండి
### - సీపీఐ, ఏఐటీయూసీ నాయకుల డిమాండ్

**కొందుర్గు, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త) :** స్కాన్ ఐరన్ కంపెనీలో బట్టి పెలిన సంఘటంలో తీవ్ర గాయాలకు గురైనా ముగ్గురు కార్మికులకు వెంటనే మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యుడు బుద్దుల జంగయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్కాన్ ఐరన్ పరిశ్రమలో జరిగిన సంఘటనలో తీవ్రంగా గాయపడి షాద్‌నగర్ పట్టణంలోని శివరాంనాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లాతాబాబు, రవికుమార్, రాజు అనే కార్మికుల పరిస్థితిని పరిశీలించి వారిని పరామర్శించినట్లు తెలిపారు. ఆ ముగ్గురుకి తీవ్ర గాయాలు అయ్యాయని, ఎంతో దూరం ఇతర రాష్ట్రాల నుంచి జీవనోపాధి కోసం వచ్చిన వారిని పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గాయపడిన వారిని హైదరాబాద్‌లోని కార్పోరేట్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్సలు చేయించి వారిని కాపాడాలని ఆయన కోరారు. సంఘటన విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియపర్చి వారు కోలుకునే వరకు పూర్తి జీతం ఇవ్వాలని సూచించారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించకుండా, పనివేళలు లేకుండా వెట్టి చాకిరి చేయిస్తున్న పరిశ్రమ యాజమాన్యంపై కార్మిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలనని ఆయన కోరారు. పరిశ్రమ యాజమాన్యం, కార్మిక శాఖ అధికారులు స్పందించకుంటే పరిశ్రమ ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. క్షేతగాత్రులను పరామర్శించిన వారిలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బి.నర్సింలు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి చెన్నయ్యలు తదితరులు ఉన్నారు.

### యువత డ్రగ్స్, గంజాయి అలవాటు చేసుకోకూడదు: సీఐ
**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** యువత మాదక ద్రవ్యాలను విడనాడి సమాజాభివృద్ధికి నడుం బిగించాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఏఐవైఎఫ్ ఘట్‌కేసర్ మండల సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని నీలం సమాఖ్య జిల్లా సమితి 'మాధకద్రవ్యాలను నిర్మూలిద్దాం' పేరిట రూపొందించిన గోడపత్రిను ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యవసనాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, సామాజిక అంశాలపై విద్యార్థులు, యువత అవగాహన పెంపొందించుకోవాలన్నారు. గంజాయి, కొకైన్ తదితర నిషేధిత డ్రగ్స్‌కు 15 నుంచి 25 సంవత్సరాలలోపు విద్యార్థులు ఆకర్షితులు అవుతున్నారని అభివృద్ధి అసాంఘిక కార్యకలాపాలు విఘాతం కల్గిస్తున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం వస్తే తమకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్‌లు మాట్లాడుతూ మద్యం, చెడు వ్యసనాలకు యువత బానిసలుగా మారి సమస్యలపై పోరాటం చేసే పటిమను దూరం చేసుకుంటున్నారని తెలిపారు. తెలంగాణాలో మాదక ద్రవ్యాలను సమూలంగా నిర్మూలించేలా యువతను తాము చైతన్య పరుస్తున్నామని యువజన సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు అశోక్, శేఖర్, శ్రీకాంత్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సంపంగి శివ, కార్యవర్గసభ్యులు సోమన్న, ఆనంద్ యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### 11 నుంచి అంగన్‌వాడీ టీచర్ల సమ్మె..ఏఐటీయూసీ మద్దతు
**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మె చేపట్టనున్నట్లు అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. ఈమేరకు ఘట్‌కేసర్ తహాశీల్దార్ జి.కృష్ణను కలిసి సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐసీడీఎస్‌లో గత కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తునా న్నమని తమకు కనీస వేతనం ఇవ్వడం లేదని, ఈఎస్ఐ, పీఎఫ్ రిటైర్డ్‌మెంట్ ప్రయా జనాలు కల్పించడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు ఉద్యోగ భద్రత కల్పించా లని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని లేకుంటే ఈనెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తం గా సమ్మె నిర్వహిస్తామని అంగన్‌వాడీ టీచర్లు పి.సుచిత్ర, వెంకటలక్ష్మి, బి.మంగ, సరోజ, చంద్రకళలు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ల సమ్మెకు ఏఐటీయూసి మద్దతు ఇస్తుందని మేడ్చల్ జిల్లా ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి కె.జయచంద్ర తెలిపారు. అంగన్‌వాడీలో ఏళ్ల తరబడి పని చేస్తూ పిల్లలకు, గర్భిణి, బాలింతలు సేవలు అందిస్తున్నారని ప్రభుత్వం వివిధ సర్వేలు, ఎన్నికల విధులు అప్పగిస్తూ వారితో వెట్టిచాకిరి చేయించుకుంటుందని, తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు గడిచిన ఉద్యోగుల జీవితాలలో మార్పు రాలేదని, ప్రభుత్వం మొద్దు నిద్ర వహిస్తుందని అంగన్‌వాడీల డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

### వినియోగదారులకు నూతన ఎడిషన్ అందిస్తుంది
శంషాబాద్ సెప్టెంబర్6, ప్రభాతవార్త : ఆటోమొబైల్ బ్రాండ్ అయిన ఎంజి మోటార్ ఇండియా ఎంజి ఆస్టోర్ ఇండియాస్ మోస్ట్ అడ్వాన్స్‌డ్ ఎస్యువి యొక్క బ్లాక్స్టోర్మ్ ఎడిషన్‌ను తన తరగతిలో విడుదల చేసింది. బ్లాక్స్టోర్మ్ ఎడిషన్‌తో ఎంజిడి ఇండియా తన కస్టమర్‌లకు ప్రసిద్ధ ఎంజి ఆస్టర్ శ్రేణి నుండి ఎంచుకోవడానికి మరో స్టైలిష్ ఎంపికను అందిస్తుంది. ఇది బోల్డ్ అధునాతన మరియు స్టైలిష్ ఎస్యువి కోసం చూస్తున్న కస్టమర్‌లకు ఆకర్షణీయమైన అప్పీల్‌ను అందిస్తుంది.

## కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


జగ్గంగూడ పాఠశాల విద్యార్థులు ఇద్దరు కరాటే పోటీలకు జైపూర్‌కు వెళుతున్న సందర్భంగ అభినందించిన కరస్పాండెంట్, ప్రిన్సిపల

**శామీర్‌పేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**
జాతీయ స్థాయిలో జరిగే కరాటే పోటీల్లో పాల్గొనటానికి జగ్గంగూడలోని జీనియస్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు ఇద్దరు ఎంపికైనట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ జె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ కల్పనారెడ్డిలు తెలిపారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ జీనియస్ గ్రామర్ హైస్కూల్ నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగే ఖేల్ కరాటే అసోసియేషన్ వారు జాతీయ స్థాయి కరాటే పోటీలను నిర్వహిస్తున్నట్లు దీనిలో పాల్గొనటానికి ఆ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు 9వతరగతికి చెందిన జి.వైష్ణవి, 8వతరగతికి చెందిన టి.శివర్ధన్‌రెడ్డి వీరు పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ నెల 8నుంచి 11వ తేదీ వరకు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు. వారితో పాటు వైస్‌ప్రిన్సిపల్ అంటోని, ఉపాధ్యాయులు, పలువురు వారిని అభినందించారు. కరాటేలో మంచి ప్రతిభను చాటుతారని కరస్పాండెంట్ జె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ కల్పనారెడ్డిలు తెలిపారు. కరాటే కోచ్ జిల్లా కార్యదర్శి ఎస్.నరేశ్‌ను కూడ వారు అభినందించారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కొడంగల్ రూరల్, సెప్టెంబర్6, ప్రభాతవార్త ః**
కొడంగల్ మహాత్మాజ్యోతీపూలే రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ శంకర్‌బాబు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే శ్రీకృష్ణుడు, గోపికలు వేషధారణలో ప్రత్యేకంగా తయారుచేసి వారిచేత ఉట్టి కొట్టించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి భక్తిపాటలతో కోలాటం, ఇతర ఆటలను ఆడటంజరిగింది. విద్యార్థులలో విద్యాతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలు, పెద్దలు, ఉపాధ్యాయులపట్ల గౌరవం, వ్యాయమం వంటి అనేక విషయాలపట్ల అవగాహన నేర్పించడం జరుగుతుందని దీని విద్యార్థులలో మంచి ప్రవర్తన ఏర్పాడుతుంద ప్రిన్సిపల్ శంకర్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, ఏసురత్నం, నరేష్, హన్మంతు, ప్రభాకర్, శంకర్, కృష్ణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


.శ్రీకృష్ణాష్టమి వేడుకలో పాల్గోన్న ఉపాధ్యాయులు.

## బాక్స్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలి


నాగారం మున్సిపల్ 5వ వార్డులో బాక్స్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, సెప్టెంబరు6, ప్రభాతవార్తః**
బాక్స్ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుదవారం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో లోటస్ కాలనీలో హెచ్ఎండిఏ నిధులు 8 కోట్లతో చేపడుతున్న బాక్స్ డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బాక్స్ డ్రైనేజీ పనులలో నాణ్యత పాటించాలన్నారు. త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. కాంట్రాక్టర్ పనుల్లో నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రాజేంద్రకుమార్, నాయకులు అన్నంరాజు శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నార్ఱ్.

## విద్యార్థులకు చేయూతనందిస్తున్న పాలమూరు చారిటబుల్ ట్రస్ట్


విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న చారిటబుల్ ట్రస్ట్

**కొత్తూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**
విద్యార్థులకు చేయూతనందిస్తున్న బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి కొత్తూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న 220మంది విద్యార్థులకు పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి సహకారంతో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నేటి చిన్నపిల్లలే రేపటి మన దేశ భవిష్యత్తు అని వారు రేపు ప్రపంచ స్థితిగతులను మార్చబోతున్నారని, కాబట్టి వారి విద్యాభ్యాసం ఏ రకమైన ఆటంకాలు లేకుండా కొనసాగేందుకు ప్రజలందరూ తమ చేతనైనంత తోడ్పాటు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు నాగరాజుచారి, అధ్యక్షులు సుధాకర్, అప్ప మోహన్‌నాయక్, శేఖర్‌గౌడ్, తుప్పర గణేష్, సందీప్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి సెప్టెంబర్6, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన దాసరి రాజు మరణించడంతో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జోగు రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానూభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ మృతుని కుటుంబానికి ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లక్ష్మీ నారాయణ చెవిటి విజయ్ కుమార్, శేఖర్, కోడిగంటి మహేష్, చెవిటి మహేష్, సాకలి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు


కళాశాల కరస్పాండెంట్ శ్రీవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న విద్యార్థులు.

**షాద్‌నగర్, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణ పరిధిలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందాన్ని ఘనంగా సన్మానించి కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థ కరస్పాండెంట్ నెల్లిశ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... ఒక గురువు విద్యార్థికి సరియైన మార్గంలో నడిపితే ఆ విద్యార్థి దేశ చరిత్రనే తిరగరాసే అంత ఎదుగుతాడని అన్నారు. ఏ రంగంలోనైనా రాణించాలంటే ముందు ఉపాధ్యాయుల మార్గదర్శకం చాలా అవసరమని, ఉపాధ్యాయులు చూపించిన మార్గంలో నడిస్తే ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలకు ఎదిగే అవకాశం ఉందని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం గోపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, క్రిష్టప్రియ, శ్రీలత, స్వాతి, ప్రభావతి, సుదర్శన్, నాగలింగం, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ఉత్తమ ఫలితాలు సాధ్యం



ఏయూలో జరిగిన వ్యక్తిత్వ వికాసంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులతో రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమాయానంద

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**
విద్యార్థులు తమ జీవితంలో ఏరంగంలోనైనా మందుకు సాగాలంటే క్రమశిక్షణ చాలా ముఖ్యమని రామకృష్ణమఠం అధ్యక్షులు స్వామి బోధమాయానంద అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో వివేకానంద ఇనిస్ట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ (విఐహెచ్ఈ) విభాగం ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై నిర్వహించిన అపనా్యస కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆత్మవిశ్వాసం వ్యక్తిత్వాన్ని పెంచే మరో ఆయుధమని, నేటి యువత ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాటిని నివారణకు ధైర్యం పనిచేయాలన్నారు. ఆత్మవిశ్వాసం, ధృడసంకల్పం, ఆత్మస్థైర్యం, ఇంద్రియ నిగ్రహం, ఆత్మజ్ఞానం, ఆత్మవిలువ, నాయకత్వ లక్షణం, ఆత్మత్యాగం అనే 8 అంశాలపై పట్టుసాధించాలన్నారు. బలమైన యువ నిర్మాణం సాధ్యం చేసుకోవడానికి పట్టుదలతో విద్యార్థులు మందుకు సాగాలని, సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో సీఎస్ఈ డీన్ డాక్టర్ జి.విష్ణుమూర్తి, డాక్టర్ శ్రీదేవి, విఐహెచ్ఈ కేంద్రం-ఏయూ సమన్వయకర్త వి.లింగమయ్య, రాధాకృష్ణయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జి.కిరణ్‌కుమార్, వాలీంటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు వికలాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఈనెల 8వ తేదీన వికాలంగులకు ఆర్టీసీ ఉచిత బస్‌పాస్‌లను జారీ చేయనున్నట్లు ఉప్పల్ డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 10 గంటలకు బస్‌పాస్‌ల జారీ కోసం ప్రత్యేక శిభిరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వికలాంగుల బస్‌పాస్ కోసం ధరఖాస్తు చేసుకునే వారికి ధృవపత్రాలు పరిశీలించి అక్కడే పాస్‌లను జారీ చేస్తామని చెప్పారు. సదరమ్ క్యాంపు ద్వారా పొందిన వికలాంగుల ధృవపత్రం, ఆధార్‌కార్డుల ఒరిజినల్, జిరాక్స్, పాస్‌పోర్ట్‌సైజ్ పోటో వెంట తీసుకొని దివ్యాంగులు హాజరు కావాలని ఆయన సూచించారు.

### మాతా శిశు సంరక్షణే లక్ష్యం: డాక్టర్ కిశోర్
శామిర్‌పేట సెప్టెంబర్6, ప్రభాతవార్త :మాతా శిశు సంరక్షణలో అత్యంత ప్రీమియం ఆస్పత్రి అయిన క్లౌడ్ నైన్ హైదరాబాద్‌లోని హైటెక్ సీటి వద్ద తమ ప్రీమియ బర్తింగ్ సెంటర్ ప్రారంభాన్ని ప్రకటించింది. బంజారాహిల్స్‌లో బర్త్ ప్లేస్‌ను ఎక్వైర్ చేసుకున్న తరువాత ఈ బృందం హైదరాబాద్ ప్రాంతంలో రెండో ప్రత్యేక బొటిక్ ఉమెన్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ యూనిట్‌ను గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఫెర్టిలిటీ రంగంలో ప్రత్యేకత కలిగిన క్లౌడ్ నైన్‌కు చెందిన సీనియర్ ప్రముఖులు, మేనేజ్ మెంట్ బృందాలు, వైద్యులతో కలిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కిశోర్ కుమార్ ప్రారంభించారు.

## మాజీ సర్పంచ్ ముసిలయ్య సేవలు మరువలేనివి

**-నివాళులర్పించిన ఎమ్మెల్యే తనయుడు రవి కుమార్**

**నందిగామ సెప్టెంబర్6,ప్రభాతవార్త :**
నర్సప్పగూడ అభివృద్ధికి ఎనలేని సేవలందించిన దివంగత మాజీ సర్పంచ్ గోవిందు ముసిలయ్య సేవలు మారువలేనివని ఎమ్మెల్యే తనయుడు కేశంపేట ఎంపిపి ఎల్లనమోని రవి కుమార్ యాదవ్ కొనియాడారు.బుధవారం నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో గోవిందు ముసిలయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పెద్దాయని ముసిలయ్య గ్రామం అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేసిన మహనీయుడన్నారు.ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి పేద ప్రజల గుండెల్లో చిరకాలం పదిలంగా స్థానం సంపాదించి జనం హృదయాలలో విజేతగా నిలిచారన్నారు.నివాళులర్పించిన వారిలో జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్,ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి,సర్పంచ్లు గోవిందు అశోక్,స్వామి,ఎనుగొండ రమేష్ గౌడ్,జెట్ట కుమార్, చేగూరు సింగిల్ విండో చైర్మన్ అశోక్,మాజీ చైర్మన్ ఎం.విఠల్, బీఆర్ఎస్ నాయకులు గోవిందు యాదయ్య,మేక్నొండ కుమార్ గౌడ్,బండి రాజు,జంగిలి కుమార్,ఆవుల ఆంజనేయులు,కొంగర భూపాల్,గోవిందు కుటుంబ సభ్యులు,గ్రామస్థులు,పాల్గొన్నారు.

## గిరిజన తండాల రహదారులకు మహర్దశ

**-పెద్దకుంట తండాకు రూ.40 లక్షలు మంజూరు**

**-ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్**

**నందిగామ సెప్టెంబర్6,ప్రభాతవార్త :**
మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గిరిజన తండాలకు కొత్త కళ రాబోతుంది.నందిగామ గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దకుంట తండా బిటి రోడ్డు నిర్మాణానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ప్రత్యేక చొరవతో రూ.40 లక్షలు మంజూరు చేయించినట్లు సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.గతంలో ఎన్నో ఎళ్లుగా పాలించిన కాంగ్రెస్-బిజెపి పార్టీలు తండాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక తండాలను,ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు.తండాల అభివృద్ధికి పెద్దపీట వేయిసూనత నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ రాజ్యం తీసుకొద్దాం



మధుయాష్కిగౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

**షాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**
తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకొద్దామని, కాంగ్రెస్‌తోనే అందరికి సమన్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ అన్నారు. బుధవారం నగరంలోని ఆయన నివాసంలో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు పామెన భీం భరత్ ఆధ్వర్యంలో షాబాద్ మండలానికి చెందిన బోడంపహాడ్ బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయం అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బోడంపహాడ్ గ్రామస్థులు నవీన్, ఆనంద్, రఫీక్,వెంకటేష్, స్వామి, ఇమ్రాన్, శ్రీధర్, మల్లేష్, శ్రీకాంత్‌రెడ్డి, రంజిత్, నరేష్, సాయి, సందీప్, ఇర్ఫాన్, జానీ, కృష్ణ, రఘునాథ్‌రెడ్డి, కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కొండ విజయ్‌కుమార్

**షాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**
సమాజంలో అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని హోఫ్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలకు ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింలు, రియాజ్, దేవిడ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మేడిపల్లి నక్కర్తలో సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో నిరసన

**యాచారం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామంలో బుధవారం సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల సిపిఎం కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి సామన్య, పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ పేదలపై భారాలు మోపడం సరైంది కాదన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియం త్రణకు చర్యలు చేపట్టాలని లేని పక్షంలో సిపి ఎం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ముచ్చర్ల లాజర్, గ్రామ కార్యదర్శి ఆలంపల్లి యాదయ్య, గడ్డం కుమార్, ఆలంపల్లి పెంటయ్య, వడమణి భూషణ్, మైనార్టీ సంఘం గ్రామ అధ్యక్షుడు జాంగీర్‌భాయ్, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు గడ్డం యాదగిరి, పిఎన్ఎం కళాకారులు వెంకటేష్, పార్టీ సభ్యులు, మాజీ సొసైటీ డైరెక్టర్ బూర దేవదాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మేడిపల్లి నక్కర్తలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నందిగామలో ఓ పాఠశాలలో శ్రీ కృష్ణ గోపిక వేషాధారణలో చిన్నారి బాలబాలికలు



షాబాద్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు



వేషధారణలో అలరించిన ఆమనగల్లు గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు

**నందిగామ మండలంలో..**

**నందిగామ సెప్టెంబర్6,ప్రభాతవార్త :** నందిగామ మండలంలోని ఆయా గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.నందిగామ మండల కేంద్రంలోని వికాస్ టాలెంట్ స్కూల్‌లో చిన్నారి బాలబాలికలు రకరకాల వేషధారణతో కృష్ణాష్టమి వేడుకలను జరుపుకున్నారు.శ్రీకృష్ణుని-గోపకల రూపంలో అలరించిన ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,ఎంపిపి ఎం.ప్రియాంక,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డిలు ,మండల ప్రజలకు శ్రీ కృష్ణా జన్మాష్టమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

**షాబాద్ మండలంలో..**

**షాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్క హిందువు పరిరక్షించాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి శ్రీలతరెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఆన్‌మోల్ గార్డెన్‌లో భజరంగ్‌దళ్ విభాగ్ కోకన్వీనర్ గూడెం రమేష్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణులు, గోపికల వేషాధారణలతో, పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక హిందువు ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, ఉపాధ్యక్షులు బోజిరెడ్డి, రంగనాథ్, ఆర్ఎస్ఎస్ భౌదిక్ ప్రముఖ్, మండల సహాసంయోజక్ వినయ్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, మండల ప్రముఖ్ ధనూష్‌రెడ్డి, శ్రీకాంత్, మహేష్, బీజేపీ మండల అధ్యక్షులు కిరణ్, నాయకులు ప్రవీణ్, లింగం, దనూష్, హరి ఉన్నారు.

**ఆమనగల్లు మండలంలో...**

**ఆమనగల్లు, సెప్టెంబర్06, ప్రభాతవార్త:** శ్రీకృష్ణా జన్మాష్టమి పురష్కరించుకుని ఆమనగల్లు మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామర్ హైస్కూల్‌లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు అందరిని అలరించాయి. పాఠశాల విద్యార్థులు గోపిక చిన్నికృష్ణుల వేషధారణతో హాజరై సందడి చేశారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్ల కార్యక్రమాలు ఆద్యాంతం అలరించాయి. వేడుకలకు పాఠశాల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాలను వీక్షించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం బికుమాండ్ల ప్రధీప్‌కుమార్, అవ్వారి శివలింగం, కోట్ల వెంకటేశ్, ఆమనగంటి సంజీవ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం సుమతి, సమీన్, ఆశియా, రమాదేవి, జయలక్ష్మి, నిఖిత, సునీత, సరస్వతి, పూజ పాల్గొన్నారు.

## తక్కలపల్లిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**యాచారం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**
మండల పరిధిలోని తక్కలపల్లిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు, మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కంకణబద్ధులై పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో పేద ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, ఆయన కుమారుడు బంటిలు కలిసి నియోజకవర్గంలోని పేద ప్రజల, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యపరచాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలంతా సైనికుల్లా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని పేదలందరికీ అండగా ఉండి ఆక్రమణకు గురైన పేదల భూములను తిరిగి పేదలకు అప్పగించే వరకు పోరాడుతానన్నారు. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ నాయిని సుదర్శన్‌రెడ్డి, సీనియర్ నాయకులు అమృతసాగర్, జిల్లా నాయకులు గులాం అక్బర్, ఉప్పల భాస్కర్, ముచ్చర్ల సంపత్, వరికుప్పల సుధాకర్, గౌరారం వెంకట్‌రెడ్డి, లిక్కి పాండురంగారెడ్డి, మాజీ ఎంపిటిసి గడల మల్లేష్ మాధవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోటె శ్రీశైలం, కోరే జగదీష్‌రావు, తిరుమలేష్, చిన్నోళ్ల మల్లేష్, రాంనాథ్‌రెడ్డి, ఎన్ను భరత్‌రెడ్డి, పాశం జయప్రకాష్, విజయ్, మద్దెల వెంకటేష్, తులసి, బొజ్జ వెంకట్‌రెడ్డి, మల్లిఖార్జున్‌రెడ్డి, రాజే ందర్‌నాయక్, శివలింగాచారి, రామాచారి, కొత్తపల్లి రాణిభాయి, కనిమోని జంగయ్య, కిషన్, కొండల్, యాదగిరి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## నష్టపోయిన బాధితులకు పరిహారం మంజూరు చేయాలి

**- ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్**



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్, బాధితులు

**యాచారం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**
ఈ ఏడాది మార్చి నెలలో వీచిన ఈదురుగాలుల, అకాల భారీ వర్షాలకు మండల పరిధిలోని మంథన్‌గౌరెల్లి, కెసితండా గ్రామాల్లో 610 రేకుల ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని, క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన ఎమ్మెల్యే, ఆర్డీవో, తహసీల్దార్‌లు ఒక్కొక్క ఇంటికి లక్ష రూపాయలు పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చి నేటికీ అందించకపోవడంతో భాదితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఆమె భాదిత ప్రజలతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మూడు, నాలుగు రోజుల్లో అర్హులందరికీ పరిహారం అందజేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి యాదయ్య, వార్డు సభ్యులు తమ్మెర రామాచారి, విజయకిషన్, చందర్, రాములు, సీతారాం, శ్రీను, హర్సింగ్ కిరణ్, అఖిల్ పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ప్రభాకర్ రెడ్డి నియామకం



**మొయినాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**
తెలంగాణ బిజెపి రాష్ట్ర కమిటిలో స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా సన్వేళ్లి ప్రభాకర్ రెడ్డి, ఏకగ్రీవంగా నియమించారు, మొయినాబాద్ మండలంలోని శ్రీరాంనగర్ గ్రామ సర్పంచ్‌గా గత రెండు టర్మ్‌లు బిజెపి ప్రభుత్వం నుండి గెలుపొంది, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు ప్రజా సేవలు చేస్తు గ్రామానికి అందరికి అందుబాటులో ఉంటు నిత్యం ప్రజల మనిషిగా మంచి పేరు ప్రఖ్యాతలను సంపాదించుకున్నాడు, సోమవారం హైద్రాబాద్‌లో సమావేశం ఏర్పాటుచేసి సన్వేళ్లి ప్రభాకర్ రెడ్డికి బిజెపి, రాష్ట్ర జెనరల్ సెక్రెటరి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు, ఈ సందర్బంగా రాష్ట్ర జనరల్ సెక్రెటరి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రభాకర్ రెడ్డి, బిజెపి పార్టీలో ఉంటు, నిత్యం ప్రజల్లో ఉంటు, ప్రజా సేవ చేస్తు, ప్రజల మనిషిగా పార్టీ కోసం నిరంతం కష్ట పడుతు, పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషిచేశారని గుర్తుచేశారు, ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరమని రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమిస్తున్నట్లు తెలిపారు, అనంతరం శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయకత్వ నా పైన నమ్మకాన్ని ఉంచి రాష్ట్రా వ్యాప్తంగా బాధ్యతలను అప్పజెప్పినందుకు సంతోషిస్తున్నానని అన్నారు, రాష్ట్ర న్యాయకత్వం యొక్క నమ్మకాన్ని ఏ మాత్రం తగ్గకుండా పనిచేస్తానని, పార్టీ కోసం కష్టపడుతానన్నారు, పార్టీలో ఓపికా సహనంతో పనిచేస్తే గుర్తింపు, పదవులు వస్తాయని అన్నారు, ఈ కార్యాక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు,

## అయ్యప్ప ఆలయ విశిష్టత కాపాడండి

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:**
అయ్యప్ప ఆలయ విశిష్టతను కాపాడాలని అయ్యప్ప పోరాట సేవా సమితి నాయకులు కోరారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయం గర్భగుడి ప్రాంగణంలో కమిటీ తరఫున వ్యవస్థాపకులుగా పేర్కొంటూ ఏర్పాటు చేసిన రెండు శిలాఫలకాలను తీసివేయాలని గ్రామ పెద్దలు, అయ్యప్ప భక్తులు తీర్మానించినట్లు తెలిపారు. అలాగే దాతల పేర్లు అన్ని శిలాఫలకాలపై వేయాలని కోరినా ఇంత వరకు తీయలేదని తెలిపారు. రూ.50 వేలు అంతకన్నా ఎక్కువ ఇచ్చిన దాతల పేర్లు శిలాఫలకాలపై వేస్తామని ప్రకటించారని అయితే రూ.50 వేల కన్నా తక్కువ ఇచ్చిన వారిని కించపర్చినట్లు అవుతుందని అన్నారు. కనీసం వెయ్యి రూపాయలు నుంచి విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు అన్నింటిని శిలాఫలకాలపై వేసి గుడి ప్రాంగణంలో వేయాలని కోరారు. గర్భగుడి నందు ఎటువంటి శిలాఫలకాలు వద్దని, వాటిని ఆలయ ప్రాంగణంలో వేస్తే బాగుంటుందని అన్నారు. గ్రామ పెద్దలు, అయ్యప్ప భక్తులతో కమిటీ ప్రతినిధులు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి విరాళాల వివరాలు, మిగిలిన అంశాలు చర్చిస్తే బాగుంటుందని గ్రామ పెద్దలు, అయ్యప్ప భక్తులు కోరుతున్నారని అయ్యప్ప పోరాట సేవా సమితి నాయకులు ఈ సమావేశంలో తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న అయ్యప్ప దేవాలయ పోరాట సేవా సమితి నాయకులు

## దేవాలయాల అభివృద్ధికి కృషి

**కీసర,సెప్టెంబరు6,ప్రభాతవార్తః**
దేవాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సర్పంచ్ తుంగ ధర్మేందర్ అన్నారు.బుదవారం చీర్యాల గ్రామంలో 12 లక్షలలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయ నిర్మాణం పనులకు,శ్రీ సీతారామ ఆంజనేయ సమేత,శివాలయం ముందు మండపం నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఆలయాలను అభివృద్ధి చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.ఆలయాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం ఎంతైనా అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల్‌రెడ్డి,వార్డు సభ్యులు లక్ష్మీ,రాజు,మహంకాళి,ఆంజనేయులు,గౌరిశంకర్,కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్,సహకార సంఘం డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



చీర్యాల శ్రీ సీతారామ ఆంజనేయ సమేత,శివాలయం ముందు మండపంకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్ తుంగ ధర్మేందర్


**IN THE COURT OF THE HON'BLE XI ADDITIONAL CHIEF JUDGE**
**: CITY CIVIL COURT: AT: HYDERABAD**
**O.S No. 381 OF 2023**

**Between**
Kirti Kumar Nanji Gala
@ Kirti N Gala and Others ... Plaintiffs
And
The Tahsildar and Another ... Defendants
To,
All Concern ... Defendant No. 2

Whereas, the above named Plaintiffs have filed the above suit for seeking permission of the Hon'ble Court to declare that the Plaintiffs are the legal heirs and successors of Late Smt. Sarla Kirti Gala @ Smt. Sarla K. Gala @ Smt. Sarala Gala W/o. Kirti Kumar Nanji Gala @ Kirti N. Gala who died on 07-11-2013 and consequently to declare the plaintiffs are the successors of Schedule A, B & C Properties. Schedule of properties are **(A)** All that southern portion of property bearing Municipal No. 4-3-65/7, 1,957 Square Feet constructed area consisting of Ground and First Floors, admeasuring 218.17 Square Yards out of 436.34 Square Yards of situated at Raghunath Bagh, Sultan Bazar, Hyderabad, Telangana State and bounded by North Northern Portion of Property bearing No. 4-3-65/7; South Road; East: Property bearing Municipal No. 4-3-65/6; West: Road **(B)** All that Office bearing No. 104 on first floor in property bearing Municipal No's. 15-3-4, 5, 6, 7, 551 and 552 having plinth area of 868 Sft., along with car parking slot No. 6 with super built-up area admeasuring 159.5 Sft., (11' X 14'6") in cellar floor with undivided share of land of 32.55 Square Yards or 27.21 Square Meters out of total land area admeasuring 980 Square Yards popularly known as PRAJAY MALL situated at Gowliguda Chaman, Hyderabad, Telangana State and bounded by North Office No. 105; South: Open to Sky; East: Corridor & Office Space No. 103; West: Open to Sky **(C)** All that the open Plot No(s). 293, 294, 299 and 300, in survey No. 37, area 1,068 Square Yards or 893 Square Meters situated at Kachawani Singaram Village and Gram Panchayath, Revenue Mandal Ghatkesar, Ranga Reddy District Telangana State and bounded North: Plot No(s) 292 & 301; South: Plot No(s) 295 & 298; East: 40' Wide Road; West: 40' Wide Road. The above said case is posted on 27-09-2023 for the objections and claims of All Concerned to appear before the above said Court on 27-09-2023 at 10.30 A. M and to submit objections/claims along with producing all documents if any to before above Hon'ble Court. If no objection received, the Hon'ble Court will be heard and determined in absence all concerned and pass the Order/s as per Law.

**// BY THE ORDER OF THE COURT//**
**M/s. SURENDER KUMAR AGARWAL** Advocate
# 4-4-101/1, 1st Floor, Kokkonda Complex,
Sultan Bazar, Telangana. Hyderabad - 500 095
Cell: 09391107084


## అరుణోదయ యూత్ క్లబ్ అభివృద్ధికి కృషి

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:**
అరుణోదయ యూత్‌క్లబ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జూలకంటి పాండురంగారెడ్డి తెలిపారు. శంకర్‌పల్లిలోని మణిదీపిక గార్డెన్‌లో బుధవారం నూతనంగా ఎంపికైన అరుణోదయ యూత్ క్లబ్ అధ్యక్షుడి ప్రమాణస్వీకారం జరిగింది. నూతన అధ్యక్షుడు జూలకంటి పాండురంగారెడ్డి పలువురు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయనను పలువురు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యల సహకారంతో క్లబ్‌ను మరింత ముందుకు తీసుకెళతానని అన్నారు. సుమారు 40 సంవత్సరాల నుంచి అరుణోదయ యూత్ క్లబ్ విద్యార్థులు, క్రీడాకారులకు క్రీడా పోటీలు నిర్వహించి వారిలో క్రీడా స్ఫూర్తిని నింపడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి సొసైటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రకాష్, శంకర్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ ప్రవీ ణ్‌కుమార్, అరుణోదయ క్లబ్ మాజీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ప్రణీత్‌కుమార్, నాగభూషణం గౌడ్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సంజీవ్, రంపాల్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



అరుణోదయ యూత్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన జూలకంటి పాండురంగారెడ్డి

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉత్తమ ఉపాధ్యయుడు సత్యంను సన్మాణిస్తున్న ఎస్ఎంసి చైర్మన్ బాల్‌రాజు, ఉపాధ్యాయులు



మంత్రి సబితాఇంద్రారెడ్డి చేత సన్మానం పొందుతున్న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గంగిశెట్టి వెంకటేశ్

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో..**

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 06,(ప్రభాతవార్త):** జిల్లా ఉత్తర ఉపాధ్యాయులుగా ఎంపికైప ఉపాధ్యాయులకు పలువురు సన్మాణించారు. పెద్ద ఎల్కిచర్ల ప్రభుత్వ పాఠశాలకు చెందిన సత్యంను పాఠశాల నిర్వాహన కమిటి చైర్మన్ బాల్ రాజు ఆధ్వర్యంలో సన్మాణం చేశారు. అలాగె ఇంద్రానగర్ ప్రభుత్వ పాఠశాలలో పనని చేస్తున్న శకుంతలను షాద్‌నగర్ గణితఫోరం ఆధ్వర్యంలో సన్మాణంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పాఠశాలకు ఎంతో మంచి పేరు తీసుకు వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో బాబుచంద్, గణేష్ కుమార్, కజితకుమారి, అపర్ణ, రవిందర్‌రెడ్డి, తర్నం, శంకర్, అలివేలు, భాగ్యవతి, పద్మలత పాల్గొన్నారు.

**ఆమనగల్లు మండలంలో..**

**ఆమనగల్లు, సెప్టెంబర్06, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు గంగిశెట్టి వెంకటేశ్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సమక్షంలో గంగిశెట్టి వెంకటేశ్ అవార్డు క్రింద శాలువాతో సన్మానం, ప్రశంస పత్రం, జ్ఞాపికను అందుకున్నారు. ఈఏడాది ఉపాధ్యాయ దినోత్సవం పురష్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసింది. ఉమ్మడి ఆమనగల్లు మండలం నుండి 5గురు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డులకు ఎంపికైనారు. అందులో వెంకటేశ్ కూడా ఉన్నారు. కాగా బస్టాండ్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు వెంకటేశ్ ఫిజికల్ సబ్జెక్టును బోధిస్తున్నారు.ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన గంగిశెట్టి వెంకటేశ్‌ను పలువురులు ప్రత్యేకంగా అభినందించారు.

**యాచారం మండలంలో..**

**యాచారం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా ఖైరతాబాద్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితారెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. హరీష్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావులు పలువురు ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. ఈ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా మేడిపల్లి నక్కర్త గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు భాషోపాధ్యాయుడు జోగు కృష్ణయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సాహిత్య పాఠవాలను విద్యార్థులకు వినూత్న భోదనను, వృత్తి ధర్మాన్ని గుర్తించి అధికారులు ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, జైపాల్ యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ అవార్డుతో తనకు మరింత భాద్యత పెరిగిందని కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు, స్థానిక ప్రజలు కృష్ణయ్యను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

**శంకర్‌పల్లి మండలంలో...**

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎండి తాహేర్ అలిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, చేవెళ్ల శాసన సభ్యుడు కాలే యాదయ్య, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనిత హరినాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరీష్‌లు ఘనంగా సన్మానించారు. మహరాజ్‌పేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న తాహేర్ అలిని ఉపాధ్యాయ దినోత్సవం రోజున సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తాహేర్ అలి మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడం తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులకు ఇంకా మంచి విద్యా బోధన అందించి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. మండలంలోని మరో నలుగురు ఉపాధ్యాయులను కూడా సన్మానించారు. సర్పంచ్ దోసాడ నరసింహారెడ్డి, పాఠశాల చైర్మన్ బద్రి శ్రీకాంత్, గ్రామస్తులు కృష్ణ, రామ్ చందర్, ఉపాధ్యాయులు సరిత, సుమతి, రాజేందర్‌రెడ్డి, కృష్ణ, అశోక్, రియాజ్, అంగన్‌వాడీ సహాయకులు కుసుమలత, వివి జ్యోతి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరిస్తున్న కవి జోగు కృష్ణయ్య



రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎండి తాహేర్ అలిని సన్మానించిన మంత్రి సబిత ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**-ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పథంలో గ్రామాలు**

**-మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి**



మైనార్టీలకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. ఎస్.నారాయన్‌రెడ్డి అధ్వర్యంలో బుదవారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని మంబాపూర్ బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంబాపూర్ గ్రామానికి చెందిన ఆకుల ఖాలిద్, మంజూర్‌కు మైనార్టీ రుణాల కింద రూ.లక్షా రూపాయిల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సహకారంతో మంబాపూర్‌లో ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా ఈద్గా దగ్గర పనులకు రూ.9 లక్షలు, ఒక బోరు వేయించడం జరిగిందని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి సిఎం కేసిఆర్ ప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని అన్నారు. ఫైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో తాండూరు నియోజకవర్గంలో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని అన్నారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మైనార్టీ నాయకులు ముజీబ్, సజ్జాద్, మొల్ల గౌస్, ఆకుల గౌస్, రషీద్, మైను, మొల్ల హుస్సెన్, సిరాసత్, బషీర్, ఇబ్రాహీం తదితరులు ఉన్నారు.

## పేదలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్**



ఎల్‌ఓసిని అందజేస్తున్న కోహీర్ శ్రీనివాస్

**పెద్దేముల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేస్తోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ అన్నారు. పెద్దేముల్ మండలం తింసాన్‌పల్లి గ్రామానికి చెందిన బంటు గోపాల్ కూతురు సంగీత అనారోగ్యంతో భాదపడుతున్న ఆమేకు వైద్యం చేయించడానికి డబ్బులు లేక తండ్రి గోపాల్ గ్రామ నాయకులైన గుడిసే శ్రీనివాస్ పడిగ్యాల మాధవరెడ్డితో కలిసి మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కోహీర్ శ్రీనివాస్‌కు తెలియజేయడంతో ఆయన ఎమ్మెల్యే ఫైలెట్ రోహిత్‌రెడ్డితో మాట్లాడి రూ.2,50 లక్షల ఎల్‌ఓసి ఇప్పించడం జరిగిందని అన్నారు. దీంతో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోహీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్దే బిఆర్ఎస్‌పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతికి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రదానకార్యదర్శి సి.రంగయ్య, గ్రామకమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, చందర్, వెంకట్, రవిగౌడ్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండగ కరపత్రం విడుదల



బోనాల పండుగ కరపత్రం విడుదల చేసిన సర్పంచ్ ఉత్సవ కమిటి సభ్యులు

**కడ్తాల్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి ఏటా శ్రావణమాసంలో జరిగే బోనాల పండగను పురస్కరించుకుని బుధవారం పోచమ్మ ఉత్సవ కమిటి, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో నాలుగు రోజుల పాటు జరిగే బోనాల పండగ ఆహ్వాన పత్రికను పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో విడుదల చేశారు. ఈనెల 9న కాటమయ్య బోనాలు, 10న బీరప్ప, పెద్దమ్మ, మైసమ్మ, మడేలు స్వామి, ఈదమ్మ బోనాలు, 11న గ్రామ దేవత పోచమ్మ బోనాలు ఉదయం 5 గం.లకు అభిషేకం, 12న ఎల్లమ్మ తల్లి బోనాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, ఉత్సవ కమిటి వైస్ చైర్మన్ ఎ. సత్యంయాదవ్, సభ్యులు మల్లేష్‌గౌడ్, కార్తీక్, రామచంద్రనాయక్, మాజీ సర్పంచ్ బిచ్చునాయక్, వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, యాదయ్య గౌడ్, యాదగిరిరెడ్డి, పాండుయాదవ్, శేఖర్‌రెడ్డి, నరసింహా, శ్రీశైలం, శంకరయ్య, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్లకుంటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



.శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి.

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్6, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. మెట్లకుంట గ్రామంలో నూతన పంచాయతీ భవనంతో పాటుగా ఎస్సీ, కురుమ సంఘం కమ్యూనిటీ భవనాలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మీషన్‌భగీరథ ద్వార ప్రతిరోజు త్రాగునీరు అందించి అవసరమైన వారికి కొత్తగా నల్లల కనేక్షన్‌లు ఇవ్వాలన్నారు. ప్రజల సమస్యలు స్వయంగా అడిగితెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఇండ్లపై ఉన్న విద్యుత్ వైర్లను తొలగించి అవసరమైన చోట కొత్తగా విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలోని యువత కొరిక మేరకు ఛత్రపతి శివాజీ విగ్రహంకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు యాదగిరి, పిఏసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి శ్రావణ్‌గౌడ్, బిసిసెల్ అధ్యక్షులు రవిగౌడ్, సర్పంచ్ నారాయణ, ఎంపిటీసి నర్సింహానాయక్, బండశ్రీనివాస్, మహేందర్, మల్లేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పోషణ మాసోత్సవం

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని పకడ్బంధీగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలితా కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ...పోషణ మాసం సెప్టెంబర్ మొదటివారం నుంచి నెలాఖరు వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా మాతా, శిశు సంరక్షణ అధిక ప్రాధాన్యతనిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఆరోగ్యం పైనా ప్రత్యేక దృష్టి సారించి, గర్భిణులు, బాలింతలు చిన్నారులు ఆరోగ్య పరిశీలనకు పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారంపై సూచనలివ్వడంతో పాటు చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను అధికారులు అంచనా వేయడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 5 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో (కొడంగల్, మర్పిల్లి, పరిగి, తాండూరు, వికారాబాద్) 1107 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గర్భిణీలు :7007, బాలింతలు : 3896 జీరో టు మూడు సంవత్సరాల పిల్లలు : 34586, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల సంఖ్య 21596 లబ్ది పొందుతున్నారని అదేవిధంగా తల్లిబిడ్డ సంపూర్ణ ఆరోగ్యం లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడం జరుగుతుందని గర్బం దాల్చినప్పటి నుంచి ప్రసవమయ్యే వరకు ఆరోగ్యం పట్ల మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ప్రతి తల్లి పౌష్టికాహారం తీసుకుంటేనే పుట్టే బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, ఆహారం ఎక్కువ పరిమాణంలో తీసుకోవాలని ఇనుము, మాంసకృత్తులు ఎక్కువగా ఉండే ఆకుకూరలు, చిక్కుళ్లు, బెల్లం, ధాన్యాలు, ఖర్జూర పండ్లు, అదేవిధంగా ప్రాంతీయంగా దొరికే తాజా పండులు తీసుకుంటే ఎక్కువ మంచిది. మరియు పాలు పెరుగు, గుడ్లు, ఆహారంలో భాగంగానే వాడవల్సి ఉంటుందని, అయోడైజ్డ్ ఉప్పును సరైన మోతాదులో వాడాలని, పండ్ల రసాలు, నీళ్లను ఎక్కువగా తాగాలి, కొద్ది మోతాదుల్లో ఎక్కువ సార్లు ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు.

### బిడ్డకు పౌష్టికాహారం తల్లిపాలే

బిడ్డకు మొదటి ఆరునెలలు తల్లిపాటే సంపూర్ణ పౌష్టికాహారం, తల్లిపాల నుంచి మాంసకృత్తులు, కొవ్వు, విటమిన్లు, కాల్షియం, ఐరన్, ఇతర ఖనిజాలు లభిస్తాయి. ఆరునెలలు దాటిన తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం తప్పనిసరి ఆహారంలో గుజ్జుగా చేసిన పండ్లు, ఉడికించిన ఆకు కూరలు, ఇడ్లి ఉప్మా, పాలలో నానబెట్టిన రొట్టె కిచిడి, పాయసం, ఉడకబెట్టిన గుడ్డులో తెల్లసొన భాగం, ఉడకబెట్టిన పప్పు, నెయి, చక్కెర మిశ్రయం ఇవ్వాలని ఆరునెలలలోపు బిడ్డ ప్రతినెల 600 నుంచి 800గ్రాములు, ఏడు నెలల నుంచి సంవత్సరంలోపు ప్రతి నెల 300 నుంచి 400 గ్రాముల బరువు పెరగాలి. 7 నుంచి 9 నెలల బిడ్డ సగం కప్పు ఆహారం మూడుసార్లు పది నుండి 12 నెలలు బిడ్డకు సగం కప్పు ఐదుసార్లు తల్లిపాలు కొనసాగిస్తూ ఉండాలని, సమయానికి తగు మోతాదుల్లో ఇచ్చే ఆహారం వల్ల బిడనడ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.

# గొర్రెలను ఇప్పిస్తామని చెప్పి అడవిలో వదలి పెట్టారు

**-తాగడానికి నీరు, తినడానికి తిండి లేక అవస్థలు**

**-గొర్రెల కోసం ఎవరు కూడా దూరప్రాంతాలకు వచ్చి బాధలు పడొద్దు**

**-మంబాపూర్ గొర్రెల కాపరుల సంఘం సభ్యులు**



మాట్లాడుతున్న బాధితులు కుర్వ మహిపాల్ తదితరులు

**పెద్దేముల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న గొర్రెలను అధికారులు ఇప్పిస్తామని చెప్పి కర్ణాటక – మహరాష్ట్ర మధ్యలో గల అటవీ ప్రాంతంలోని బీడ్ వద్ద వదలిపెట్టి మూడు రోజులైన తమను పట్టించుకునేనాథుడేలేరని వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరుల సంఘం సభ్యులు కుర్వ మహిపాల్, బల్ల ఆశప్ప, కుర్వ అంజిలప్ప, కుర్వ మల్లప్ప, కుర్వ బాలప్ప, కుర్వ అశోక్ తదితరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువైద్యాదికారులు ఇలా వచ్చి అలా వెళ్ళిపోయారని ఇప్పుడు ఇస్తాం అప్పుడు ఇస్తామని చెప్పి ఇంతవరకు గొర్రెలను ఇవ్వకుండా ఎక్కడికి వెళ్ళపోయారో అర్థంకావడంలేదని వాపొతున్నారు. మూడు రోజులైన తాగడానికి నీళ్ళు, తినడానికి తిండిలేక అవస్థలు పడుతున్న తమ గోస వినిపించేవారే కరువయ్యారని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అనవసరంగా తమను ఇంత దూరము తీసుకొచ్చి అడవి ప్రాంతంలో వదలిపెట్టడం ఏంటని ప్రశ్నించారు. తమ పరిస్థితి ఇతర గొర్రెల కాపరులకు రాకుండా ఉండాలని, ప్రభుత్వ అధికారులు గొర్రెలను ఇప్పిస్తామని చెప్పిన ఎవరు కూడా ఇక్కడి ప్రాంతానికి రావద్దని, వచ్చి ఇలాంటి పరిస్థితి తెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇట్టి సంఘటనపై ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఇట్టి విషయమై మండల పశువైద్యాదికారి వెంకట్‌రాజుకు వివరణ అడుగగా అట్టి ప్రాంతంలో గొర్రెలు లభించడంలేదని, ఇట్టి విషయాన్ని జిల్లా పశువైద్యాదికారికి విన్నవించడం జరిగిందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకం

**-బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి**



పోచారం మున్సిపల్ నారపల్లిలో జరిగిన బీఆర్ఎస్ మున్సిపల్ సమావేశంలో నూతనంగా నియమించిన బూత్ కమిటీ సభ్యులకు నియమాకపు పత్రాలను అందజేస్తున్న పార్టీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమని పోచారం మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ నారపల్లిలో బుధవారం బీఆర్ఎస్ బూత్ కమిటీల నియమాకం జరిగింది. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్‌లతో పాటు మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బూత్ కమిటీల నియమాకం జరిగినట్లు తెలిపారు. కొత్తగా నియమితులైన బూత్ కమిటీల సభ్యులకు నియమాకపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ త్వరలో జరుగబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యులు సైనికులవలే పనిచేయాలని అన్నారు. ఓటర్లను గుర్తించడంతో పాటు ఓటర్లను పోలింగ్‌బూత్‌కు తీసుకువచ్చి ఓటు వేయించాల్సిన బాధ్యత బూత్ కమిటీ సభ్యులపైననే ఉంటుందని అన్నారు. మున్సిపల్ పరిధిలోని 26 బూత్‌లకు గాను బూత్ కమిటీలు నియమించినట్లు తెలిపారు. ఒక్కొక్క బూత్ కమిటీలో పది మంది సభ్యులుంటారని తెలిపారు. కొత్తగా నియమితులు అయిన సభ్యులకు నియమాకపు పత్రాలను చైర్మన్ బి. కొండల్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, కౌన్సిలర్స్ రవీందర్ గౌడ్, సింగిరెడ్డి సాయిరెడ్డి, పార్టీనాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, అబ్బవతి నర్సింహ, సుర్వీ శ్రీనివాస్, సామల బుచ్చిరెడ్డి, అయోధ్య, ఉపేందర్, శ్రీనివాస్, ఎం. నరేందర్ రెడ్డి, ఆముదాల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



రిలే దీక్షలో పాల్గొన్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు

**వికారాబాద్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:** విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్దతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు మానవహారం నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ, విద్యాశాఖ సమగ్ర శిక్షలో గత 15 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నారని, ఇప్పటికీ వారికి ఉద్యోగ భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికై ఉద్యోగ భద్రతకు అర్హత కలిగి ఉన్నామని పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష లో కాంట్రాక్టు పద్దతిలో పని చేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని డామండ్ చేశారు. రెగ్యులరైజ్ చేసేంత వరకు కనీస వేతన స్కేలు అమలు చేయాలని తెలిపారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులందరికి భద్రత కల్పిస్తూ రూ.10 లక్షల జీవిత భీమా, రూ.5 లక్షలు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గంగ్యానాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్నరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్, వికారాబాద్ మండల నాయకురాలు రాగిణి తదితరులు ఉన్నారు.

## బిసిలకు అసెంబ్లీ టికెట్లు ఇవ్వాలి

**-బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్**

**తాండూరు టౌన్ సెప్టెంబర్6, ప్రభాతవార్త :** తాండూరు నియోజకవర్గ కేంద్రంలో బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 10న హైదరాబాద్‌లో జరిగే బిసిల సింహగర్జన గోడపత్రికలను ముఖ్యఅతిథిగా హాజరైన బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సామాజిక న్యాయం సబండ వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఈ నెల 10న హైదరాబాద్‌లో జరిగే బిసిల సింహగర్జన నిర్వహిస్తున్నామని తెలిపారు. అర శాతం, ఐదు శాతం లేని కులాలకు అధిక టికెట్లు కేటాయిస్తూ, రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని బొంద పెడుతున్నటువంటి రాజకీయ పార్టీలను భారతం పట్టాలని అన్నారు. ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో ఒక ఎస్సీ నియోజకవర్గం వదిలేస్తే మిగతా మూడు నియోజకవర్గాల్లో మొన్న ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ సిటింగ్ పేరుపైన ముగ్గురు అభ్యర్థులను ఒకే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులకు ఇచ్చి బిసిలకు మొండి చేయి చూపించారని ఆవేదన వ్యక్తపరిచారు. బిఆర్ఎస్ పార్టీని సాకుగా తీసుకుని కాంగ్రెస్, బిజెపి కూడా ఇదే వైఖరిని అవలంభిస్తే బిసిలు ఓటు అనే ఆయుధంతో ఈ అగ్రకుల అహంకార పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఓట్లు బిసిలవి, పదవులు అగ్రకులాలకు కేటాయిస్తూ రాజకీయా పార్టీలు బిసిలను మోసం చేస్తూ ఆయా పార్టీలో ఉన్నటువంటి బిసి నాయకులు రాజకీయ పార్టీలను ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నదని రాష్ట్రంలో ఎవరి జనాభా దామాషా ప్రకారం వారికి సీట్లు కేటాయించే విధంగా అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురావడానికి బిసిల ఎజెండాగా 2023 ఎన్నికల నిర్వహించే విధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు బంటు అంజి, వెంకటేష్ గౌడ్, మైనార్టీ సంఘం నాయకుడు అల్లాఫ్, నర్సింలు, వంశీ, శ్రీకాంత్ గౌడ్, రామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ జగద్గురు నిరంజనస్వామి మఠంలో నిత్యరుద్రాభిషేకం

**-15న ముగింపు ఉత్సవాలు : ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్.

**కొడంగల్, సెప్టెంబర్6, ప్రభాతవార్త :** శ్రావణమాసం సందర్భంగా కొడంగల్ పట్టణంలోని శ్రీ జగద్గురు నిరంజనస్వామీ మఠంలో శ్రీబసవలింగేశ్వర స్వామీ నిత్యరుద్రాభిషేకం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వీరశైవలింగాయత్ లింగ బలిజ జంఘం అధ్వర్యంలో భక్తులు ప్రతిరోజు స్వామీవారికి రుద్రాభిషేకం నిర్వహిస్తూ తీర్థప్రసాదాలనుభక్తులకు అందిస్తున్నారు. ఈ నెల 15వ తేదిన శ్రావణమాసం ముగుస్తున్న క్రమంలో భక్తులు రుద్రాభిషేక, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామీవారిని దర్శించుకోవాలని ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్, నిర్వహకులు కోరారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. శ్రీ జగద్దురు నిరంజన మఠంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. 15వ తేది ఉదయం 9గంటలకు స్వామీవారికి బిల్వార్చన, 9.30గంటలకు పల్లకిసేవ, అనంతరం మఠాధిపతుల ప్రవచనాలు నిర్వహించనున్నట్లువారు తెలిపారు. ఆదే రోజు నియోజకవర్గ జంగమ సమాజ కార్యవర్గానికి శ్రీనిరంజన మఠం పీఠాధిపతులు డాక్టర్ సిద్దలింగ మహాస్వామి వారు, కర్ణాటకలోని వివిధ మఠాలకు చెందినమఠాధిపతుల ఆశీర్వదం అందించే కార్యక్రమం ఉంటుందని సమాజ సభ్యులతోపాటు భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజ సంఘం సభులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై ఆరోపణలు చేస్తే సహించేదిలేదు

**-రానున్న ఎన్నికల్లో కాలే యాదయ్య 50వేల మేజార్టీతో గెలుపు ఖాయం**

**-మండల బిఆర్ఎస్ నాయకుడు తిరుపతి రెడ్డి హెచ్చరిక**

**చేవెళ్ల సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** చేవెళ్ల నియోజకవర్గం అభివృద్దికి నిరంతరం పాటుపడుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేదిలేదని చేవెళ్ల మండల బిఆర్ఎస్ నాయకుడు కవాడి తిరుపతి రెడ్డి హెచ్చరించారు. చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు నాయకులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను అవినితి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించడం సరికాదన్నారు. నియోజకవర్గం అభివృద్దికి నిధులు తీసుకురావడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. గత రెండు పర్యాయాలుగా అభివృద్ది చేసినందుకు మాత్రమే ప్రజలు గెలిపించారన్నారు. సిఎం కెసిఆర్ చేవెళ్ల టికెట్‌ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు ఇచ్చారని, పార్టీ టికెట్‌ను ఎవరికి ఇచ్చిన పార్టీ అభ్యర్థి గెలుపుకుకృషి చేయాలన్నారు. పార్టీ తీసుకున్న నిర్ణయంకు కట్టుబడి ఉండాలన్నారు. పార్టీ కోసం చేవెళ్ల మండల నాయకులందరు కలిసి కట్టుగా పనిచేసి భారీ మెజార్టీతో కాలే యాదయ్యను మూడవ సారి గెలిపించుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాలే యాదయ్య విజయం సాధిస్తారన్నారు. అభివృద్దికి పాటుపడుతున్న కాలే యాదయ్యను విమర్శింస్తే మాత్రం ఊరుకునేదిలేదని చేవెళ్ల మండల బిఆర్ఎస్ నాయకుడు కవాడి తిరుపతి రెడ్డి హెచ్చంచారు.

## సమగ్రశిక్ష ఉద్యోగుల దీక్ష,మానవహారం



దీక్షలో పాల్గొన్న సమగ్రశిక్ష ఉద్యోగులు.

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్6, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల సమగ్రశిక్ష ఉద్యోగులు జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్ష కార్యక్రమానికి తరలివెళ్ళారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోనిగ్రంథాలయం నుండి ర్యాలీగా బయలుదేరి బిజేఆర్, ఎన్‌టీఆర్ చౌరస్తాలో మానవహారం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం తమ డిమాండ్ల సాధనకోసం ఆర్‌డిఓ కార్యలయం ముందు చేపట్టిన దీక్ష కార్యక్రమంలో పాల్గోనడం జరిగిందని వారు తెలిపారు. సిఆర్‌పిలు రాందాస్, శంకరయ్య, సీసీఓ ఎండి గౌస్, పిటీఐ వెంకటయ్య, విద్యావతి, ఖాలీల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేత కుటంబానికి ఎమ్మెల్యే పరామర్శ



బీఆర్ఎస్ నేత బందెప్ప కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**దౌల్తాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బందెప్ప తండ్రి బుధవారం అకాల మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. బుధవారం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే పార్టీ నాయకులతో కలిసి బందెప్ప కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాత మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పకీరప్ప, భాను ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డికి ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి



మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**మేడ్చల్, సెప్టెంబర్ 6. ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే విదంగా అఖిల పక్ష బృందాన్ని సీఎం కేసీఆర్ నాయకత్వంలో డిల్లీకి తీసుకెళ్లే విదంగా కృషి చేయాలని కోరుతూ కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డికి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావుకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కమిటి ఆధ్వర్యంలో వినతఇ పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్‌వై అశోక్, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు పరశురాం, జిల్లా అధ్యక్షుడు ప్రణయ్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, నియోజకవర్గ ఇంచార్జ్ రాంచందర్, నాయకులు శ్రీను, యాదయ్య, నర్సింగ్‌రావు, సునీల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎదులాబాద్ సర్పంచ్‌గా లింగేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఎదులాబాద్ గ్రామ ఇంచార్జ్ సర్పంచ్‌గా ఉప్పు లింగేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. సర్పంచ్ కాలేరు సురేశ్ పంచాయతీలో నిర్దేశిత విధులు, బాధ్యతలు నిర్వహించడంలో విఫలం కావడంతో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సర్పంచ్ పదవి నుంచి తొలగిస్తూ తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 6(3), (33), 37(2) ప్రకారం ఉత్తర్వులు జారీ చేశారు. నిర్ణిత కాలంలో గ్రామసభలు నిర్వహించకుండా పంచాయతీ కార్యదర్శి ఉషపై అజమాయిషీ లోపం కారణంగా సురేశ్‌పై అధికారులు వేటు వేశారు. ఈమేరకు ఉపసర్పంచ్ లింగేశ్వరరావును సెక్షన్ 38(1) ప్రకారం తాత్కాలికంగా సర్పంచ్ పదవిలో నియమించినట్లు ఏసీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏసీ అగస్త్య ఆదేశాలతో ఉపసర్పంచ్ లింగేశ్వరరావు ఇంచార్జ్ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన గ్రామకార్యదర్శి నాగేశ్వరరావు, సిబ్బందితో సమావేశమై పంచాయతీ నిర్వహణ, సమస్యలపై చర్చించారు. పలువురు నాయకులు విచ్చేసి ఇంచార్జ్ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన లింగేశ్వరరావును శాలువాలతో సన్మానించి మిఠాయి తినిపించారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, నాయకులు అరుట్ల బాల్‌రాజ్, మహేశ్, లింగం తదితరులు పాల్గొన్నారు. మరోవైపు సర్పంచ్ పదవి కోల్పోయిన సురేశ్ అదనపు కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుపై స్టే ఇవ్వాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తోంది.




సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన లింగేశ్వరరావును సన్మానిస్తున్న నాయకులు